బిఆర్ఎస్‌కు గుదిబండ కెటిఆరే..

- ఎస్ఎల్‌బిసి ఆగేది లేదు.. అన్ని లిఫ్టులు పూర్తి చేస్తాం
- ఐటిడిఎ, చెంచు ప్రాంతాల్లో అదనంగా 25 వేల ఇళ్ల నిర్మాణం
- తమ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు
- దేవరకొండలో ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"మీకు మంచి రోజులు కాదు కెసిఆర్.. కొడుకు, అల్లుడు ముంచే రోజులు వస్తాయి.. బిఆర్ఎస్‌కు అసలు గుదిబండ కెటిఆరే.. మీ పార్టీని బొంద పెట్టడానికి.. మీ కొడుకు చాలు కెసిఆర్..' అని సిఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి లేక గోస పడ్డాం.. కనీసం రేషన్ కార్డులో పేరు మార్చుకోవడానికి కూడా అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం 'ప్రజాపాలన ప్రజావిజయోత్సవ' సభలో ప్రసంగించారు. ఒకప్పుడు మంత్రులకు కూడా అపార్ట్‌మెంట్ ఇవ్వని కెసిఆర్ ఇటీవల తన ఫామ్‌హౌస్‌లో ఇద్దరు సర్పంచులు, నలుగురు వార్డు మెంబర్లతో సమావేశం కావడాన్ని చూస్తే బాధ అనిపిస్తోందన్నారు. బిఆర్ఎస్ హయాంలో పదేండ్లు అభివృద్ధి లేక గోస పడ్డామన్నారు. కనీసం రేషన్ కార్డులో పేరు కూడా చేర్చలేదని చెప్పారు. కానీ, తమ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్లలాంటివని అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం.. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని సవాల్ విసిరారు.

పేదలకు ఇండ్లు ఇవ్వని కెసిఆర్.. రూ.2 వేల కోట్లతో 150 గదులతో గడీ మాత్రం కట్టుకున్నారని విమర్శించారు. వారి హయాంలో డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చిన చోట కేసీఆర్ ఓట్లు అడగాలి.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన దగ్గర తాము ఓట్లు

అడుగుతాం.. అప్పుడు ప్రజలే తీర్పు చెబుతారన్నారు. ఆ పదేళ్లలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే 22 లక్షల ఇళ్లు ఇచ్చేవారమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని ప్రచారం చేశారని, అసలు ఉచిత కరెంటు పథకాన్ని తెచ్చింది తమ పార్టీ సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో అని గుర్తు చేశారు. కెసిఆర్ ఇంట్లో మాత్రమే కరెంట్ లేదు.. ఫీజు, స్టార్టర్ కట్ చేసి ప్రజలు అధికారం లాగేశారని ఎద్దేవా చేశారు. ప్రస్తుత 50 లక్షల కుటుంబాలకు 200యూనిట్‌ల ఉచితవిద్యుత్ ఉపయోగపడుతుందన్నారు.

ఎస్ఎల్‌బిసి ఆగేది లేదని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో నల్లగొండ జిల్లాపై కక్ష సాధింపు చర్యలతో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో 10 కిలోమీటర్లు తవ్వలేని అసమర్థ పాలన బిఆర్ఎస్‌ది అని విమర్శించారు. కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో బండగట్టుకుని ఆత్మహత్య చేసుకున్నా ఎస్-ఎల్‌బిసి ఆగేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికీ 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని వివరించారు. ఐటిడిఎ, చెంచులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనంగా 25 వేల ఇండ్లు ఇవ్వడానికి ప్రత్యేకంగా జిఒ తీసుకొచ్చామన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2004- 2014 వరకు లంబాడీ తండాలు, ఆదివాసీ గూడాల్లో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్టు చెప్పారు. దేవరకొండ నియోజకవర్గానికి నర్సింగ్ కళాశాల ఇస్తామని, ఇందుకుగాను వెంటనే అంచనాలు రూపొందించి పంపించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బాలునాయక్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని, రానున్న పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేవిధంగా తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని మహిళలకు సీఎం విజ్ఞప్తి చేశారు.డిసెంబర్ 8, 9వ తేదీలలో మహేశ్వరంలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాలను ప్రపంచానికి కండ్లకు కట్టినట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గిరిజనులు అత్యధికంగా ఉండే దేవరకొండ, అచ్చంపేట ప్రాంతాల్లో మద్దిమడుగును పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసుకుందామని అన్నారు. పెండ్లిపాకలతోపాటు, అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు, ఎస్ఎల్‌బిసి, డిండిని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సభలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, మధుసూదన్‌రెడ్డి, మందుల సామేలు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పలు కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు.

ముందస్తులు అరెస్టులు

సిఎం పర్యటన నేపథ్యంలో చిట్యాలలో సిపిఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మేడి సుగణమ్మ ఉన్నారు. చింతపల్లి మండలంలో సిపిఎం మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు, బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, సి.కృష్ణను అరెస్టు చేశారు. నాగార్జునసాగర్‌లో బిఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్‌జీ, సభావత్ చంద్రమౌళినాయక్, గుజ్జుల కొండలు, చల్లా బ్రహ్మం, బీజేపీ నాయకులు కొమ్ము రాందాస్, గణేష్ తంగరాజును అరెస్టు చేశారు.

అంగరంగ వైభవంగా అంతర్జాతీయ వేడుక

- రెండు రోజులపాటు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు
- 27 ప్రత్యేక సెషన్లకు వేదిక కానున్న ఫ్యూచర్‌సిటీ
- తరలి రానున్న దేశ, విదేశీ ప్రముఖులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ ఎనిమిది, తొమ్మిది తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025కు దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు తరలిరానున్నారు. రాష్ట్ర భవిష్యత్తును ఆవిష్కరించే దిశగా జరిగే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రెండు రోజులపాటు మొత్తం 27 ప్రత్యేక ప్యానెల్ చర్చలు జరగనున్నాయి. ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, ఐటీ - సెమీకండక్టర్లు, హెల్త్, ఎడ్యుకేషన్, టూరిజం, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా వ్యాపారవేత్తల ప్రోత్సాహం, గిగ్ ఎకానమీ, సామాజిక సంక్షేమం, స్టార్టప్‌లు వంటి విభిన్న రంగాలపై నిపుణులు చర్చల్లో పాల్గొంటారు.

ప్రముఖ సంస్థలు

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, యూనిసెఫ్ ప్రతినిధులతో పాటు టిఇఆర్ఐ, బిసిబి, మైక్రాన్ ఇండియా, హిటాచీ ఎనర్జీ, ఓ2పవర్, గ్రీన్‌కో, అపోలో హస్పిటల్స్, ఐఐటీ హైదరాబాద్, నాస్కామ్, సఫ్రాన్, డిఆర్‌డిఒ, స్కైరూట్, ధృవస్పేస్, అమూల్, లారస్ ల్యాబ్స్, జిఎంఆర్, టాటా రియాల్టీ, కోటక్‌బ్యాంక్, గోల్డ్‌మ్యాన్ సాచ్, బ్లాక్‌స్టోన్ సాచ్, డెలాయిట్, కాపిటా ల్యాండ్, స్విగ్గి, ఎడబ్ల్యుఎస్, రెడ్.హెల్త్, పివిఆర్ ఇనాక్స్, సిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్, తాజ్ హోటల్స్ తదితర సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు.

ప్రముఖులు

ఈ సమ్మిట్‌లో ఆయా రంగాల్లో నిష్ణాతులైన పివి సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా వంటి క్రీడా ప్రముఖులు, ఒలంపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పాల్గొంటారు. రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమా చోప్రా వంటి సినీ ప్రముఖులు క్రియేటివ్ సెంచరీ-సాఫ్ట్ పవర్, ఎంటర్‌టైన్‌మెంటు చర్చలో పాల్గొంటారు.

సిఎం పర్యవేక్షణలో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు సదస్సుకు తరలివచ్చే ప్రతినిధులను సమన్వయం చేస్తున్నారు. దావోస్‌లో ప్రతియేటా జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌ను తలపించేలా అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సు జరగాలని ముఖ్యమంత్రి స్వయంగా ఈ సదస్సు ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తున్నారు. అధికారులతో ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

సమగ్ర ప్రణాళికలు

ఈ సదస్సు వేదికలో రెండో రోజైన డిసెంబర్ తొమ్మిదైన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ఈ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అన్ని రంగాల్లో భవిష్యత్తు తెలంగాణ అభివద్ధికి అవసరమైన పెట్టుబడులు, టెక్నాలజీ భాగస్వామ్యాలు, నూతన ఆవిష్కరణల దిశగా సమగ్ర ప్రణాళికలను పొందుపరిచారు.

'నడిగడ్డ'లో జిపిలపై సీడ్ ఆర్గనైజర్ల కన్ను!

- రైతులను ముంచిన ఆర్గనైజర్లు
- ఇప్పుడు ఎన్నికలపై దృష్టి
- వేలంలో సర్పంచ్ పదవుల ఏకగ్రీవాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నడిగడ్డ ప్రాంతంలో సీడ్ పత్తి రైతులను ముప్పు తిప్పలు పెట్టిన ఆర్గనైజర్లు ఇప్పుడు గ్రామపంచాయతీల్లో పదవులపై దృష్టి పెట్టారు. సీడ్ రైతులు ఉత్పత్తి చేసిన విత్తనాలకు ధర పెంచాలని, దిగుబడి అంతా కొనుగోలు చేయాలని, ఆర్గనైజర్ల అరాచకాలను ఆపాలని కోరుతూ రైతు సంఘాలు ఆందోళన చేశాయి. దాంతో కంపెనీలు గద్వాల జిల్లాలో విత్తన సాగును తగ్గించాయి. కంపెనీలు తీసుకున్న నిర్ణయంతో సీడ్ పత్తి ఆర్గనైజర్లకు పనులు లేక గ్రామపంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించారు. ఆర్గనైజర్‌గా రైతులను పీడించి సంపాదించిన డబ్బుతో ఏకగ్రీవంగా సర్పంచ్‌లను కైవసం చేసుకుంటున్నట్టు పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయి. ఇలాంటి ప్రాంతాలపై అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.గద్వాల జిల్లా ధరూర్, గట్టు, కేటీదొడ్డి మండలాల పరిధిలో 15 మందిని పంచాయతీ సర్పంచులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో 8 మంది సీడ్ ఆర్గనైజర్లు ఉండటం గమనార్హం. ఒకో సర్పంచ్ స్థానానికి 50 లక్షల నుంచి కోటి రూపాయల దాకా వేలం పాడుకుని పదవిని దక్కించుకున్నారు. గుడికి, శ్మశానానికి, పండుగలు చేయడానికి ఇతర ఖర్చుల కోసం ఈ డబ్బులు ఇస్తామని చెబుతున్నారు. రెండో దశలో జరిగే ఎన్నికలలో 15 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మూడో దశలో ఐదు గ్రామపంచాయతీలు అయ్యాయి. వీటన్నిటినీ సీడ్ పత్తి ఆర్గనైజర్లు కైవసం చేసుకున్నట్టు తెలుస్తోంది.

ఏటా వెయ్యి కోట్లపైగా వ్యాపారం

సీడ్ ఆర్గనైజర్లు వ్యాపారంలో ఏటా కోట్ల రూపాయలు సంపాదించేవారు. రైతుల ఆందోళనలను పట్టించుకునేవారు కాదు. ఇప్పుడు అప్రజాస్వామికంగా పంచాయతీల్లో ఏకగ్రీవాలు చేసుకుంటున్నారని పలువురు తెలిపారు. నడిగడ్డ ప్రాంతంలో 25 వేల మంది రైతులను ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతీశారని, ఇప్పుడు గ్రామాలపై పడి దోచుకునేందుకు సర్పంచ్‌లుగా అవతారం ఎత్తుతున్నారని రైతు సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎవరైనా నామినేషన్ వేస్తే దాడులు!

ఆర్గనైజర్ పోటీ చేస్తున్న ప్రాంతంలో ఏకగ్రీవం కాకుండా ఎవరైనా నామినేషన్ వేస్తే దాడులకు పాల్పడుతున్నారు. గట్టు, కేటీదొడ్డి మండలాలలో ఏకగ్రీవానికి ఒప్పుకోకుండా కొందరు నామినేషన్ వేయడానికి వెళితే పత్రాలు తీసుకొని చించేశారని తెలిసింది. 'చంపేస్తామంటూ" బెదిరించినట్టు సమాచారం.

ప్రజలకు ఇష్టం లేని ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోం

రైతు రాములు-కేటీదొడ్డి- అలంపూర్ నియోజకవర్గం

మేము ఎన్నికల ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకోవాలి అనుకున్నాం. కానీ కొంతమంది పెద్దలు, సీడ్ ఆర్గనైజర్లు కలిసి కోట్ల రూపాయలకు పదవిని కొనుగోలు చేశారని తెలుస్తోంది. గ్రామ ప్రజలకు ఇష్టం లేని ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోం. ఇంకా సమయం ఉంది కాబట్టి నామినేషన్లు వేస్తాం.

ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారు

సిపిఎం గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే స్థానిక ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు. కొంతమంది అవినీతి అక్రమాలతో సంపాదించిన డబ్బుతో.. ప్రజలకు సంబంధం లేని వాళ్లను ఎలా ఏకగ్రీవం చేస్తారు..? ఐదువేల జనాభా గలిగిన గ్రామాలకు ఎన్నికల్లో రెండున్నర లక్షలు మాత్రమే ఖర్చు చేయాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని సీడ్ ఆర్గనైజర్లతోపాటు కోట్లు గుమ్మరించి సర్పంచి పదవిని కొనుగోలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

మహారాజశ్రీ భీమవరం రెండవ అదనపు తరగతి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No.174/2023

వాది : తోకాడ వెంకట లక్ష్మి

And

ప్రతివాదులు : నారాయణపురపు గంగ వగైరా

4వ ప్రతివాది : నారాయణపురపు ఏడుకొండలు, S/o.లేటు ముసలయ్య, ప్రైవేట్ ఎంప్లాయ్, House No.8-2-293/B/38, Road No.10C, గాయత్రి హిల్స్, రామ్ లక్ష్మణ్ స్ట్రీట్, హైదరాబాద్ సిటి, తెలంగాణ స్టేట్.

పై నెంబరు దావా నందు మీ యొక్క హాజరు నిమిత్తము సమన్లు మీ అడ్రసుకు అనేక పర్యాయములు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్ట్ ద్వారాను పంపించినను వాటిని మీరు అందుకొని వుండుట లేదు. అందువలన మీరు ది.20-01-2026 సం.రం తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషములకు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు పైకోర్టు వారి ఎదుట మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షములో సదరు దావా తీర్మా నించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

కె.వి.రమేష్, భీమవరం,
భీమవరం వాది తరపు న్యాయవాది.
తేది.04-12-2025 సెల్: 9440386068

PUBLIC NOTICE

It is hereby informed to the general public that my client has become the absolute owner and possessor of the property bearing Residential House Old H. No. 4-122/A, New H. No. 7-122, Assessment No. 1187005342. Open Plot an admeasuring 150.00 Sq. yards. or equivalent to 125.41 Sq. meters. Ground Floor Slab area 354.39 Sq. Feets. & Ground Floor A.C.C. & MUD TILES Plinth area 600.00 Sq. Feets. Total Plinth area 954.39 Sq. Feets. Situated at: Patel Road. In Ward No.21, Block No.6, Shadnagar Village Shadnagar Municipality, Farooqnagar Mandal, Ranga Reddy District, Telangana State. Farooq Nagar Sub-Registrar, Ranga Reddy Registration District. Telangana, by virtue of a Registered Gift Deed vide **Doct. No. 1726/2025** dated **17-02-2025** executed in my favour by Chindaliya Ashok, if any person. is having any claim or objection over the said property, they shall contact the undersigned in person within (7) days from the date of publication with all relevant documents in support of their claim, if no objections are received within the stipulated period, it will be presumed that there are no claims or objections.

Sd/-. **B.S.NAYAK**
Advocate
6-45, Bhavani Nagar Colony,
Dilsukhnagar, Hyderabad-500060
Cell : 8333899869

నిమ్స్‌లో పేషెంట్ బ్లడ్ మేనేజ్‌మెంట్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో పేషెంట్ బ్లడ్ మేనేజ్‌మెంట్‌పై వర్క్‌షాప్ జరిగింది. ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో 'ఆప్టిమైజింగ్ ట్రాన్స్‌ఫ్యూజన్ ప్రాక్టీసెస్-సేఫర్ క్లినికల్ ఔట్‌కమ్స్ కోసం పేషెంట్ బ్లడ్ మేనేజ్‌మెంట్ స్ట్రాటజీస్' అనే అంశంపై శనివారం ఎమర్జెన్సీ ట్రామా ఆడిటోరియంలో సిఎంఇ (కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేష్), పేషెంట్ బ్లడ్ మేనేజ్‌మెంట్ సిపిడి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్వహణ కార్యదర్శిగా డాక్టర్ కందుకూరి మహేష్ కుమార్ వ్యవహరించారు. ఆయన ప్రారంభ ఉపన్యాసం, అతిథుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాథాలజీ విభాగం అదనపు ప్రొఫెసర్ డాక్టర్ తార రోషినిపాల్ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమ నిర్వహణ చైర్‌పర్సన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగ అధిపతి డాక్టర్ సుధీర్ కుమార్ వుజిని... లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ బోనగిరి శాంతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళీ కృష్ణ పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో వివిధ విభాగాల వైద్య నిపుణులు, అనస్థీషియా హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలత, కార్డియో-థొరాసిక్ సర్జరీ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ అమరేష్, ఎమర్జెన్సీ మెడిసిన్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ జి.సునీల్ కుమార్, ఆర్థోపెడిక్స్ అదనపు ప్రొఫెసర్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ అరవింద్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ బి.శాంతి, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ మురళీకృష్ణ, ఇఎస్ఐ హాస్పిటల్ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, యశోద ఆస్పత్రి కన్సల్టెంట్ డాక్టర్ ఎ.కీర్తి తమ విలువైన అనుభవాలను పంచుకున్నారు. డాక్టర్ మహేష్ కుమార్ నిర్వహించిన క్విజ్ కార్యక్రమం వర్క్‌షాప్‌లో విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సుమారు 158 మంది వైద్యులు పాల్గొన్నారు. ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగానికి చెందిన నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లు బిడుగు శేఖర్, వెంకటరత్నం, చిరంజీవి, పద్మజ, సుజాత, రిటైర్డ్ ఉద్యోగి మల్లికార్జున, విద్యార్థులు, ఇతర సహాయక సిబ్బంది సహకరించారు.

మనువాదమే దేశ ఐక్యతకు విఘాతం

- రాజ్యాంగ రక్షణకు అందరూ ఐక్యం కావాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు
- ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మనువాదమే దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తోందని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో 12 ఏండ్ల నుంచి బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలకు మొక్కుతూనే ఆయన ఆశయాలను పాతాళంలోకి తొక్కుతోందని విమర్శించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అంకితమిస్తే.. దాన్ని రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదన్నారు. మనుస్మృతిని తమ పవిత్ర గ్రంథంగా ప్రకటించుకుంటున్న ఆర్ఎస్ఎస్.. రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నదన్నారు.

కేంద్రం కార్పొరేట్ దిగ్గజాలకు ఊడిగం చేయటం ద్వారా కష్టజీవుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేండ్ల కాలంలో ఎన్ఆర్‌బి గణాంకాల ప్రకారం దళితులపై 6,46,318 దౌర్జన్యాలు జరిగాయని చెప్పారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు, మహిళాలు, మైనారిటీలకు ఏమాత్రం రక్షణ లేదన్నారు. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై చెప్పు దాడి, హర్యానాలో ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య ఇవన్నీ దేశంలో పెరుగుతున్న విద్వేషానికి పరాకాష్ట అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి భారత పౌరుల ఓటు హక్కునూ లేకుండా చేస్తున్నారన్నారు. ప్రయివేటు రంగాన్ని వేగంగా పెంచుతున్న బిజెపి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్నదన్నారు. కుల దురహంకార హత్యలు పెట్రేగిపోతున్నప్పటికీ కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయడం లేదన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు దేశంలో ప్రజాస్వామిక అభ్యుదయ, సామాజిక శక్తులు ఐక్యం కావాలన్నారు. కులవ్యవస్థ రహిత సమాజం కోసం సాగే పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం ద్వారా అంబేద్కర్‌కు ఘన నివాళు లర్పించినట్టవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు ఎం.దశరథ్, కెవిపిఎస్ నగర కార్యదర్శి బి.సుబ్బారావు, ఎం.మహేందర్, సిఐటియు, కెవిపిఎస్ నగర నాయకులు జి.రాములు, మహేందర్, మల్లయ్య, బి.పవన్, వెంకటయ్య, సోమయ్య, అర్జున్, కిషన్, మాధవ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF
THE PRINCIPAL DISTRICT JUDGE
AT : VISAKHAPATNAM
T.O.P. 21/2025

Between:
Sri Thotakura Krishnam Raju ...Peititioner
And
Visakhapatnam Urban Development Authority Rep. by its Secretary & others ...Respondents

NOTICE

To,
R-5: **Sri B. Sreedhar,** Hindu,
age 57 years, District Collector,
Rangareddy District,Telengana State.

Please take notice that the above named petitioner filed the above T.O.P against you to order withdraw the suit pending in O.S. 480/2024 on the file of the Hon'ble II Addl. Civil Judge (Junior Division) at Bheemunipatnam and transfer the same to the file of the Hon'ble II Addl. Civil Judge (Senior Division) at Visakhapatnam to be tried along with O.S.503/2016 and the said matter stands posted on **29-12-2025** foryour appearance either in person or through an Advocate on the above said date at **10:30 a.m.,** failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(By Order of the Court)
S. ARUN DEV,
K. RAJA GOPALA RAO,
Advocates, Visakhapatnam-2,
Cell : 9848366903

అంబేద్కర్ ఆశయాలను కాలరాస్తున్న కేంద్రం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను కాలరాస్తున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సర్కారు రాజ్యాంగాన్ని బలహీనపరిచి, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నదనీ, ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర, సామాజిక న్యాయం కోరే శక్తులన్ని ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు.ఆ ప్రభుత్వం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్ష, దళితుల మీద దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు జరుగుతున్నా, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయటం లేదని ఆరోపించారు. కులం పేరుతో దాడులు, దౌర్జన్యాలు మరింత పెరిగిపోయాయనీ, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో దారుణమైన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్త చేశారు. దేశంలో రాజ్యాంగ హక్కులకే ప్రమాదం ఏర్పడిందని చెప్పారు. రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని పార్టీలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేసినప్పటికీ, కేంద్రం దీన్ని అడ్డుకుంటున్నదని తెలిపారు. రిజర్వేషన్ల అమలుపై నిరాశ చెంది ఈశ్వరచారి ఆత్మహత్య చేసుకున్న దుర్ఘటనకు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఆత్మహత్యలు చేసుకోవటం పూలే, అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధమని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF
THE PRINCIPAL DISTRICT JUDGE
AT : VISAKHAPATNAM
I.A.1415/2025 in T.O.P. 21/2025

Between:
Sri Thotakura Krishnam Raju ...Peititioner
And
Visakhapatnam Urban Development Authority Rep. by its Secretary & others ...Respondents

NOTICE

To,
R-5: **Sri B. Sreedhar,** Hindu,
age 57 years, District Collector,
Rangareddy District, Telengana State.

Please take notice that the above named petitioner filed the above application in the above T.O.P against you for granting stay of all forther proceedings in O.S.503/2016 on the file of Hon'ble II Addl. Civil Judge (Senior Division) at Visakhapatnam pending disposal of the above said T.O.P. and the said matter stands posted on **29-12-2025** for your appearance either in person or through an Advocate on the above said date at **10:30 a.m.,** failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(By Order of the Court)
S. ARUN DEV,
K. RAJA GOPALA RAO,
Advocates, Visakhapatnam-2,
Cell : 9848366903

శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల కీలకపాత్ర

- త్వరలో ప్రత్యేక కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు
- ప్రభుత్వ పరిశీలనలో హోంగార్డులకు ఇళ్ల మంజూరు అంశం
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ హోంగార్డులు కీలకపాత్ర పోషిస్తున్నారని పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ తెలిపారు. వారి సంక్షేమం కోసం త్వరలోనే సిటీ పోలీస్ విభాగంలో ప్రత్యేకంగా 'హోంగార్డ్ కో-ఆపరేటివ్ సొసైటీ'ని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. పేట్లబుర్జులోని సిఎఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో సిటీ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం 'హోంగార్డ్స్ రైజింగ్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపి పరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిపి మాట్లాడుతూ.. నగరంలో సుమారు 5 వేల మంది హోంగార్డులు అంకితభావంతో పనిచేస్తున్నారని వివరించారు. వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న కో-ఆపరేటివ్ సొసైటీలో ఇప్పటికే 2,000 మంది చేరారని, మిగిలిన వారు కూడా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అర్హులైన హోంగార్డులకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేసే అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రతి ఒక్క హోంగార్డు డ్రైవింగ్

లైసెన్స్‌ను విధిగా రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ రెన్యూవల్ చేసుకోని పక్షంలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బీమా మంజూరులో ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పారు. విధి నిర్వహణలో అలసత్వం వహించినా, అవినీతి, అక్రమాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రమశిక్షణతో మెలిగి పోలీస్ శాఖకు మంచిపేరు తేవాలన్నారు. అనంతరం పరేడ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారితోపాటు, విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 25 మందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. విధి నిర్వహణలోనూ, ఇతర కారణాలతో మృతిచెందిన 18 మంది హోంగార్డుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి (సిఎఆర్) రక్షిత కృష్ణమూర్తి, హోంగార్డ్స్ కమాండెంట్ కిషన్ రావు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎండిఎంఎస్ ఫలితాలపై విచారణ జరపాలి

- రీవాల్యుయేషన్ తప్పనిసరి చేయాలి
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్యుల ఆందోళన

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎమ్‌డిఎంఎస్ ఫలితాలలో వచ్చిన అసమానతలపై సమగ్ర విచారణ జరపాలని, తమ భవిష్యత్‌ను ప్రభావితం చేయకుండా రీవాల్యుయేషన్ తప్పనిసరి చేయాలని పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్యులు డిమాండ్ చేశారు. కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ప్రకటించిన ఎమ్‌డిఎంఎస్ పరీక్ష ఫలితాలలో అక్రమాలు అసమానతలు ఉన్నాయని ఆరోపిస్తూ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద నిరసన తెలిపి.. విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు వెంకటేష్ కుమార్ మాట్లాడుతూ.. పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యుల పరీక్షల్లో ఉత్తమ సమాధానాలు అందించినా అక్రమాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సిలబస్‌కు సంబంధంలేని బౌన్సర్ ప్రశ్నలు రావడం, ఒక్కసారి మాత్రమే రీవాల్యుయేషన్ జరగడం వల్ల పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్యులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పరీక్ష పత్రాలు అనుభవం లేని ప్రొఫెసర్ల చేత దిద్దించారని అనుమానం వ్యక్తం చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరి బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ ఫ్లోర్, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి-520001
E-mail : arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్)

RULE 6(2)/8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్ సాయి వెంకట శ్రీనివాస ఆగ్రో ఇండస్ట్రీస్ (రుణగ్రహీత), ఎల్.ఎల్.పి. హౌ.నం.13-8-197/బి, గ్రౌండ్ ఫ్లోర్, యామిని ప్లాజా, ఆర్.టి.సి బస్టాండ్ ఎదురుగా, గుంటూరు, 2) శ్రీ బేతంచెర్ల శ్రీనివాస్ (సహ బాధ్యతదారు/తనఖాదారు), తండ్రి. వెంకటేశ్వర్లు, డి.నెం.3-16-42, 2వ లేన్, పట్టాభిపురం, గుంటూరు-522007, 3) శ్రీ నీలం వి ఎల్ నరసింహారావు (సహ బాధ్యతదారు/తనఖాదారు), తండ్రి. నారాయణ, డి. నం. 5-60-2-36, 4వ లేన్, అశోక్ నగర్, గుంటూరు - 522006

విషయం: బ్యాంక్ వారికి శ్రీ బేతంచెర్ల శ్రీనివాస్ రుణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్. ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ **13(2)** క్రింద **ది.03-10-2019న డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ముల ను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.11-10-2024**న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6/8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకోవడమైనది.

ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: తెలంగాణ, హైదరాబాద్-500073, యల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీ, ప్లాట్ 108, ఎం.సి.హెచ్. నెం. 8-3-1102/2/203లో **"గీతాంజలి"** భవనంలోని **1వ అంతస్తులో** 1380 చ॥అ॥ల బిల్టప్ ఏరియాలో కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి నిర్మించబడిన **ఫ్లాట్ నం.203** మరియు 55 చ॥గ॥ల అవిభాజ్యపు భూమితో కలిపి శ్రీ వెంకటేశ్వర్లు గారి కుమారుడు **శ్రీ బేతంచెర్ల శ్రీనివాస్‌కు** చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టు స్పేస్, **దక్షిణం:** లాబీ, స్టేర్‌కేస్ మరియు ఫ్లాట్ నెం.202, **పడమర:** ఓపెన్ టు స్పేస్, **ఉత్తరం:** ఓపెన్ టు స్పేస్.

ఆస్తి-2: చిలకలూరిపేట, నరసరావుపేట రోడ్డు, పాత సంత ఎదురుగా, రైస్ మిల్లు పక్కన, డోర్ నెం.5-135కి దక్షిణం వైపు, బ్లాక్ నెం.5లో శ్రీ వెంకటేశ్వర్లు గారి కుమారుడు **శ్రీ బేతంచెర్ల శ్రీనివాస్‌కు** చెందిన 416.24 చ॥గ॥ల స్థలం, ఎ.సి.సి రూఫ్ షెడ్డు మరియు షాప్ రూమ్స్ ఈ దిగువ హద్దులలో **తూర్పు:** బజార్-28.4', **దక్షిణం:** తియ్యగూర వెంకట సుబ్బారెడ్డి మరియు ఇతరులకు చెందిన ఖాళీ స్థలం-132-00', **పడమర:** బజార్-28.4', **ఉత్తరం:** కేతినేని వీరప్రసాదరావు మరియు ఇతరులకు చెందిన ఖాళీ స్థలం-132-00'.

తేది : 29-11-2025
ప్రదేశం : విజయవాడ

ఛీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ విజయవాడ

లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంటులో లేబర్ కోడ్‌లను ఆమోదించినా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయొద్దని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు డిమాండ్ చేశారు. పార్లమెంటులో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ వాటిని వ్యతిరేకించారని గుర్తు చేశారు. లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బిఆర్‌టియు ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కెటిఆర్ మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తున్నామని చెప్పారు. ఈ దేశంలో ప్రపంచంలోనే కుబేరులున్నారనీ, అత్యంత పేదరికం కూడా ఇక్కడే ఉందని అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని చెప్పారు. సంస్కరణలు అవసరమే కానీ ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని బలోపేతం చేసే దిశగా ఉండాలన్నారు. ప్రపంచబ్యాంకు ఒప్పందాలకు లోబడి సంస్కరణలను తెస్తున్నారని విమర్శించారు. కొందరు ఉచిత పథకాలు మంచివి కాదంటూ బీహార్ ఎన్నికలకు ముందు ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.పది వేలు జమ చేశారని గుర్తు చేశారు. దేశ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా చట్టాలను తెస్తే నిర్ద్వంద్వంగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. చేసే చట్టాల్లో మానవీయ కోణం ఉండాలన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మంచిదే కానీ నాణ్యతతో కూడిన వ్యాపారం జరగాలని సూచించారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జిడిపి భారత్‌కన్నా తక్కువగా ఉండేదని చెప్పారు. ఇప్పుడు భారత్ నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది 60 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందిందని అన్నారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలను తీసుకురాబట్టే ఈ ఫలితాలు సాధించిందని వివరించారు. అలాంటి అభివృద్ధిపై ఈ దేశంలో చర్చ జరగబోదని అన్నారు.

కదలి వస్తున్న కార్మికవర్గం

- నేటి నుంచి మెదక్‌లో సిఐటియు రాష్ట్ర మహాసభ
- పాల్గొననున్న హేమలత, తపన్‌సేన్, బివి.రాఘవులు
- మూడు రోజుల పాటు నిర్వహణ

సిఐటియు రాష్ట్ర మహాసభకు ముస్తాబైన మెదక్ చిల్డ్రన్స్ పార్క్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభకు మెదక్ జిల్లా కేంద్రం ముస్తాబైంది. ఆదివారం మధ్యాహ్నం మెదక్ చిల్డ్రన్స్ పార్క్‌లో బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి తరలివస్తున్న కార్మికులు పట్టణంలోని రాందాస్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటారు. ఆదివారం నుంచి మూడ్రోజులపాటు జరగనున్న (7, 8, 9 తేదీల్లో) మహాసభకు ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 33 జిల్లాల నుంచి 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. బహిరంగ సభ ప్రాంతంతోపాటు మెదక్ పట్టణంలో సీఐటీయూ తోరణాలతో అలంకరించారు. ప్రతినిధుల సభ వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. అనుబంధ సంఘాల నాయకులు రెండు నెలల నుంచి సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

చిల్డ్రన్స్ పార్క్‌లో బహిరంగ సభ

7వ తేదీన మెదక్‌లోని చిల్డ్రన్స్ పార్క్‌లో జరగనున్న బహిరంగ సభకు సిఐటియు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు హేమలత, తపన్‌సేన్, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, సిఐటియు జాతీయ కోశాధికారి సాయిబాబు, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ పాల్గొంటారు. అదే విధంగా ప్రతినిధుల సభలో సీఐటీయూ జాతీయ కార్యదర్శి తపన్‌సేన్ ప్రారంభోపన్యాసం చేయనున్నారు.

33 జిల్లాల నుంచి 600 మంది ప్రతినిధులు పాల్గొనడంతోపాటు సిఐటియు పరిశీలకులు, కేంద్ర, రాష్ట్ర నాయకులు, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారు. జిల్లా కేంద్రంలోని వినాయక కన్వెన్షన్ సిడబ్ల్యుసి గోడౌన్లకు ఎదురుగా సిద్దిపేట రోడ్డులోని వినాయక కన్వెన్షన్‌లో ప్రతినిధుల సభ ఏర్పాట్లు చేశారు.

అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

అంబేద్కర్‌కు సిఎం నివాళి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు, బలహీన వర్గాలు, పేదల జీవితాల్లో ఆయన వెలుగులు నింపారని సిఎం తెలిపారు.

మల్టినేషనల్ కంపెనీల కోసమే కేంద్ర విత్తన చట్టం

- సీడ్ కంపెనీల సమావేశంలో కోదండరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మల్టినేషనల్ కంపెనీల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టం తీసుకోస్తోందని రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి చెప్పారు. ఈ విషయాన్ని సీడ్ కంపెనీలు కూడా చెబుతున్నాయని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో సీడ్ కంపెనీలు, వ్యవసాయ నిపుణులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఉద్యాన విశ్వవిద్యాలయం విసి రాజిరెడ్డి, కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, రాములునాయక్‌తో కోదండరెడ్డి సమావేశమయ్యారు. పలు సూచనలు, అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ చట్టం రైతులకు ఆమోదయోగ్యంగా లేదని స్పష్టం చేశారు. దేశంలోనే విత్తనోత్పత్తికి తెలంగాణ కేంద్రంగా ఉందని చెప్పారు. ప్రపంచ దేశాలకు తెలంగాణ విత్తనం ఎగుమతి అవుతున్నదని చెప్పారు. కేంద్రం తెస్తున్న విత్తన చట్టంలో మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. రైతులకు నష్టం లేకుండా ఈ చట్టం ఉండాలని కోరారు. నకిలీ విత్తనం విషయంలో రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం తెస్తున్న చట్టంలో క్లారిటీ లేదని చెప్పారు. విత్తన కంపెనీ ప్రతినిధి ఎఎస్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరిగేలా కేంద్ర విత్తన చట్టం ఉందని తెలిపారు. రైతులు, విత్తన కంపెనీలను కూడా దృష్టిలో పెట్టుకుని విత్తన చట్టం తేవాలని కోరారు. విత్తన కంపెనీల లోపాలు ఉంటే సవరించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. విత్తన కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి, ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, వ్యవసాయ విధాన విశ్లేషకులు దొంతి నర్సింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి హైదరాబాద్‌లో హైడ్.ఆర్ట్ ప్రదర్శన

ప్రజాశక్తి - హైదరాబాద్

భారతీయ సాంస్కృతిక వేడుకకు హైదరాబాద్ వేదిక కానుంది. ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు నానక్‌రామ్‌గూడలోని ఈయాన్ హైదరాబాద్‌లో హైడ్.ఆర్ట్ 2025 కళా ప్రదర్శనను ఏర్పాటు చేస్తోన్నట్లు నవనామి ప్రాజెక్ట్స్ ఫౌండర్, ఎండి గద్దె వెంకట నవీన్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 200 మందికి పైగా కళాకారులు తమ కళాఖండాలను ప్రదర్శించనున్నారన్నారు. ఈ షో మాస్టర్ పీసులు, సమకాలీన కళ, యువ కళాకారుల కృతులు, జానపద సంప్రదాయాలు, క్యూరేటెడ్ గ్యాలరీలు, వర్క్‌షాప్‌లు, ఆర్ట్ సంభాషణల సమ్మేళనాన్ని చూడవచ్చన్నారు. ప్రఖ్యాత క్యూరేటర్ అన్నపూర్ణ మడిపడిగ... హసన్ సహకారంతో దీనిని క్యూరేట్ చేయగా నవనామి గ్రూప్ తమ ముఖ్యమైన ల్యాండ్‌మార్క్ ప్రాపర్టీ ఈయాన్ హైదరాబాద్‌లో వద్ద దీనిని ప్రదర్శిస్తున్నామన్నారు.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్‌తో ఉత్తమ్ భేటీ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మెన్ అష్‌తోష్ అగ్నిహోత్రితో పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేటీ అయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఇరువురు పలు అంశాలపై చర్చించారు. పార్బాయిల్డ్ రైస్ అదనపు కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. గోదాముల్లో నిల్వలు పేరుకుపోయాయని తెలిపారు. సిఎంఆర్ డెలివరీలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. వానాకాలంలో సిఎంఆర్ డెలివరీ వ్యవధి పొడించాలని మంత్రి కోరారు.

మోహన్ యాదవ్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు మధ్యప్రదేశ్, ఒడిశా సిఎంలకు ఆహ్వానం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 8,9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో (భారత్‌ఫ్యూచర్ సిటీ) జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబర్ సమ్మిట్'కు రావాలంటూ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. మంత్రి తుమ్మల శనివారం మధ్యప్రదేశ్‌కు వెళ్లి సిఎంకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మాకంగా నిర్వహిస్తుందని మంత్రి వివరించారు. ఒడిసా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజ్జిను భువనేశ్వర్‌లో మంత్రి వాకిటి శ్రీహరి కలిశారు. గ్లోబల్ సమ్మిట్‌కు సాదరంగా ఆహ్వానించారు.

ఎస్‌సిఆర్ డిజిఎంకు కాంస్య పురస్కారం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఉదయ్‌నాథ్ కోట్లా

దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సివిల్ డిఫెన్స్ రంగంలో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినందుకుగానూ ఆ శాఖ డిప్యూటీ డిజిఎం ఉదయ్‌నాథ్ కోట్లాకు జనరల్ డిస్క్(కాంస్యం) పురస్కారం లభించింది. జోన్‌వ్యాప్తంగా పదో బెటాలియన్ ఎన్‌డిఆర్ఎఫ్, బిడి బృందాలు, ఆర్‌పిఎఫ్, వైద్యవిభాగాలతో కలిసి విశాలస్థాయి మాక్‌డ్రిల్లులను సమర్థవంతంగా సమన్వయం చేయడంతోపాటు తెలంగా ఆక్టోపస్ నిర్వహించిన పలు కార్యక్రమాలో ఉదయ్‌నాథ్ పాల్గొన్నారు. అలాగే కాచిగూడ, రాయచూర్, ఔరంగాబాద్‌లో నిర్వహించిన అపరేషన్ షీల్డ్(సిందూర్) వంటి కీలక వ్యాయామాల్లో దక్షిణ మధ్య రైల్వే చురుగ్గా పాల్గొంది. డిజిటల్ విభాగాన్ని సైతం సమన్వయం చేశారు. అందరిక సహకారంతోనే ఈ పురస్కారం వచ్చిందని ఉదయ్‌నాథ్ కోట్లా అభిప్రాయపడ్డారు.

రాజ్యాంగాన్ని చదవండి

- మనం ఎటువెళ్తున్నామో అర్థమవుతుంది
- ఎస్‌వికె వెబినార్‌లో కర్నాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్ఎన్ నాగమోహన్‌దాస్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

భారతదేశ ప్రజలు రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా చదవాలని కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్ఎన్ నాగమోహన్‌దాస్ విజ్ఞప్తి చేశారు. అప్పుడే పాలకులు దేశాన్ని ఎటు తీసుకెళ్తున్నారో అర్థమవుతుందని విశ్లేషించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం' అంశంపై జరిగిన వెబినార్‌లో కర్ణాటక హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ హెచ్ఎన్ నాగమోహన్‌దాస్ ప్రధాన వక్తగా మాట్లాడారు. రాజ్యాంగం వల్లే దళితులు దేశంలో కొంతమేరకైనా ఉన్నత స్థితిలోకి వెళ్లగలిగారని తెలిపారు. రాష్ట్రపతి మొదలు మంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్ సహా అనేక ఉన్నతస్థానాలను పొంది, దేశాభివృద్ధిలో వారి స్థాయిలో భాగస్వాములు అయ్యారని వివరించారు. అయినా దేశంలో ఇంకా పేదరికం, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, పారిశ్రామిక సంక్షోభం వంటివి ఉన్నాయని, దీనికి రాజ్యాంగమే కారణమని కొందరు వక్రీకరణ వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

ఈ సంక్షోభాలకు వ్యక్తులు కారణమే తప్ప, రాజ్యాంగం కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. రాజ్యాంగం వద్దు అనేవాళ్లు దానికి ప్రత్యామ్నాయాన్ని సూచించట్లేదని, అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వట్లేదని అన్నారు. దేశంలో అరాచకత్వం పెచ్చరిల్లినప్పుడు ప్రజలు నోటికి తాళాలు వేసుకొని బతికే రోజులు వచ్చాయని ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని, దానికోసం ఎదురయ్యే సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగం అసలు ప్రతిని పదిసార్లు చదివినా సులభంగా అర్థంకాదని, అది కథ కాదని చెప్పారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ప్రభుత్వాలు మన రాజ్యాంగంలో ఏముందో ప్రజలకు చెప్పే ప్రయత్నమే చేయలేదని ఆక్షేపించారు. అందువల్లే దేశ ప్రజలు స్వయం ప్రేరేపితంగా రాజ్యాంగ అధ్యయనానికి సిద్ధం కావాలన్నారు. భారత దేశంలోని భిన్న భాషలు, సంస్కృతులు, విలువలు, జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులు, సామాజిక పరిస్థితులు వంటి అనేక విషయాలు తెలిసి ఉంటేనే, రాజ్యాంగ మూల తత్వాన్ని పసిగట్టలేమని విశ్లేషించారు. మతోన్మాద శక్తులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నాయనీ, ప్రజలు ఏం తినాలి...ఏం చేయాలో కూడా వారే నిర్ణయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలకు స్వేచ్ఛ, భద్రత లేదనీ, వాక్‌స్వాతంత్ర్యం హరించబడుతోందనీ, పాలకులకు వ్యతిరేకంగా మాట్లాడితే అరెస్టులు చేస్తున్నారనీ, ఎన్‌కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ల ద్వారా సామాజిక న్యాయాన్ని అందించే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరగట్లేదనీ, అన్నింటినీ ప్రయివేటుపరం చేసి, పోటీతత్వాన్నే ముందుకు తెస్తున్నారని విశ్లేషించారు. కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞానకేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

తెలంగాణ భవిష్యత్ కోసం ఆర్థిక సమ్మిట్

- 44 దేశాలనుంచి 154 మంది ప్రతినిధులు
- ఉపముఖ్యమంత్రి భట్టి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల ఎనిమిది, తొమ్మిది తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్‌కు ఆరు ఖండాలు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు వస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇది పూర్తిగా ఆర్థిక సమ్మిట్ అని పేర్కొన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిటి ఆయోగ్, ఐఎస్‌బీ సూచనలు, సలహాలతో విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు గ్లోబల్ సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభిస్తారని తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీ, వరల్డ్ ఎకనామిక్ సమ్మిట్ సిఇఒ జెరెమీ జుర్గెన్స్, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వీడర్, కర్నాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగిస్తారని వివరించారు. శాల వారీగా చర్చలుంటాయని తెలిపారు. ఆయా శాఖల మంత్రులు, ముఖ్యకారదర్శులు పాల్గొంటారని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఎవరెవరు పాల్గొంటారో తర్వాత ప్రకటిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలనూ ఆహ్వానించామని తెలిపారు. అతిథులు, ప్రముఖులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

పోటీకి 11 గ్రామాలు దూరం

- నామినేషన్ల దాఖలుకు ముందుకు రాని అభ్యర్థులు
- 9న నామినేషన్ల ఉపసంహరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో రెండో దశలో ఎన్నికలు జరుగుతున్న 4,158 పంచాయతీల్లో 11 గ్రామాలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయి.

నాగర్ కర్నూల్ జిల్లాలో 6, కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లాలో 2, అదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఒక్కో గ్రామంలో పోటీకి అభ్యర్థులెవరూ ముందుకు రాలేదు. అలాగే 36,442 వార్డులకు గాను 100 వార్డులో కూడా ఎవరూ పోటీకి ఆసక్తి చూపక పోవడంతో ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని ఈసీ తెలిపింది. అత్యధికంగా ములుగు జిల్లాలో 44, ఆ తర్వాత జోగులాంబ గద్వాల జిల్లాలో12, ఖమ్మంలో9,మహబూబ్‌నగర్ జిల్లాలో7 వార్డుల్లో నామినేషన్ వేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దాఖలైన మొత్తం నామినేషన్ల పరిశీలన అనంతరం 4,147 సర్పంచ్ స్థానాలకు 27,2770 మంది, 36,332 వార్డు సభ్యుల స్థానాలకు 89,603 మంది బరిలో నిలిచినట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. తిరస్కరణకు గురైన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లపై నేడు అప్పీళ్లకు అవకాశం కల్పించారు. సోమవారం అప్పీళ్లపై నిర్ణయాన్ని ప్రకటిస్తారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితాను ప్రకటించి ఆల్ఫాబెటికల్ వారీగా ఎన్నికల గుర్తులను కేటాయిస్తారు. సర్పంచ్ కోసం ఒక్కో స్థానానికి 6.5 చొప్పున, వార్డులకు ఒక్కో స్థానానికి 3.29 చొప్పున సగటున నామినేషన్లు దాఖలయ్యాయి.

16 గ్రామాల్లో ఎన్నికలు వాయిదా

రాష్ట్రంలోని మొత్తం 12,728 గ్రామ పంచాయతీలు, 1,12,242 వార్డులకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మొదటి దశలో 5, చివరి దశలో 11 గ్రామాలు మొత్తం 16 గ్రామ పంచాయతీలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. అలాగే మొదటి దశలో 149, మూడో దశలో 100 వార్డులు మొత్తం 249 వార్డుల్లో ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు. ప్రతి దశలో నామినేషన్లు దాఖలు చేసేందుకు మూడు రోజుల గడువిచ్చానా ఎవరూ పోటీకి ముందుకు రాలేదని ఎన్నికల సంఘం తెలిపింది. రోస్టర్ విధానంలో రిజర్వేషన్ల కేటాయింపుతో కొన్ని చోట్ల అభ్యర్థులు లేక పోవడం, స్థానిక సమస్యలు తీర్చాలనీ, తమ గ్రామాన్ని నిర్లక్ష్యం చేశారని తదితర కారణాలతో ఆయా గ్రామాలు ఎన్నికలు దూరంగా ఉన్నట్టు సమాచారం. కాగా సర్పంచ్, వార్డుల్లోనూ నామినేషన్లు అత్యధికంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనే దాఖలు కాకపోవడం గమనార్హం. రెండో దశలో ఎన్నికలు జరగనున్న 4,333 పంచాయతీలు, 38,358 వార్డుల్లో నామినేషన్లు దాఖలయయ్యాయి.

గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

సమ్మిట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు వేదిక కానున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9వ తేదీల్లో సమ్మిట్ జరగనున్న ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి శనివారం సందర్శించారు. తొలుత హెలీకాప్టర్ నుంచి ఏరియల్ వ్యూ ద్వారా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సభాస్థలికి చేరుకున్న ముఖ్యమంత్రి ప్రతి హాల్‌ను పరిశీలించారు. వివిధ సదస్సులు, స్టాళ్ల కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ పునరుజ్జీవనం.... ఇతర కార్యక్రమాలకు సంబంధించి ప్రదర్శించనున్న డిజిటల్ స్క్రీనింగ్‌ను వీక్షించారు. సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సమ్మిట్‌కు హాజరవుతున్నందున వారికి స్వాగత ఏర్పాట్లు, వసతి, ఇతర సదుపాయాల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని అధికారులకు సూచించారు. సీటింగ్, ఫైర్ సేఫ్టీ, వాహన రాకపోకలు, ఇంటర్నెట్ ఇలా ప్రతి అంశంలో తీసుకున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమిట్‌లో మహిళా శక్తి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఫ్యూచర్ సిటిలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047లో మహిళా సాధికారతకు ప్రతీకగా ఇందిరా మహిళా శక్తి స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రజాప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న విధానాలకు ఈ స్టాల్ అద్దం పడుతోంది. మహిళా స్వయం సహాయక సంఘాల శక్తి, సాధికారత, వ్యాపార నైపుణ్యాలను జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధుల ముందు సమగ్రంగా ప్రదర్శించే వేదికగా ఇందిరా మహిళా శక్తి స్టాల్ నిలుస్తోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌లో, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం చేపట్టిన అనేక వినూత్న కార్యక్రమాల నమూనాలు ప్రదర్శిస్తున్నారు. మహిళలే నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి పెట్రోలు బంకు, హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్, జిల్లాల్లో నిర్మితమైన ఇందిరా మహిళా శక్తి భవనాలు, క్యాంటిన్లు, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ వంటి విభిన్న వ్యాపారాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు సాధించిన విజయాలు ఈ స్టాల్‌లో ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టాల్, మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి అన్న ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ప్రతీకగా నిలిచి, దేశం ప్రపంచం దష్టిని ఆకర్షిస్తోంది.

జీపీల్లో కొనసాగిన పాలకవర్గాల ఏకగ్రీవాలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకవర్గాల ఏకగ్రీవ ఎన్నికలు కొనసాగుతున్నాయి. శనివారం కూడా పాలు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఎన్నికలు తప్పాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామంలో ఆదివాసీ గిరిజన సంక్షేమ పరిషత్ బలపరిచిన మడకం నాగేశ్వరరావు ఏకగ్రీవం అయ్యారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బిచ్చాల బిక్షం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం రూరల్ మండలంలో పల్లెగూడెం, దారేడు గ్రామపంచాయతీలల్లో సీపీఐ బలపరిచిన అభ్యర్థులను ఆయా గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పల్లెగూడెం అభ్యర్థిగా చందూరు సృజన, దారేడు అభ్యర్థిగా బత్తుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవమయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి పి.సామ్‌కోషి

లోక్‌అదాలత్‌తో కేసుల పరిష్కారానికి సహకరించాలి

- సర్కారీ శాఖలకు జస్టిస్ సామ్‌కోషి విజ్ఞప్తి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

జాతీయ న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 21న రాష్ట్రంలో లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్టు రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్, హైకోర్టు జస్టిస్ పి.సామ్‌కోషి తెలిపారు. రాజీకొచ్చే కేసులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లో డిజిపితో పాటు ఇతర శాఖ అధికారులతో సమావేశమయ్యారు. కేసుల త్వరితగతిన పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా జస్టిస్ సామ్ కోషి మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో ప్రభుత్వ శాఖల సహకారం అవసరమని చెప్పారు. పెండింగ్ క్రిమినల్ కేసులతోపాటు రాజీ పడే కేసులు, ఎక్సైజ్, ఆర్‌టిసి, చెక్‌బౌన్స్ కేసులు సైతం లోక్‌అదాలత్‌తో పరిష్కరించవచ్చని అన్నారు. లోక్‌అదాలత్ నిబంధనల ప్రకారం వీటి పరిష్కారానికి అన్నీ ప్రభుత్వ శాఖలు కృషిచేయాలని సూచించారు. కేసులతో కోర్టులపై పనిభారం పెరిగిందన్నారు. ఎక్సైజ్ శాఖలో కేసుల పరిష్కారం వేగంగా జరగాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర డిజిపి బి.శివధర్‌రెడ్డి మాట్లాడుతూ కేసుల పరిష్కారం కోసం పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెప్పారు. ఈ మేరకు పోలీస్‌శాఖకు తగిన మార్గదర్శకాలను జారీచేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో శాంతిభద్రల అదనపు డిజిపి మహేష్ ఎం.భగవత్, అదనపు డిజిపి చారు సిన్హా, హైదరాబాద్, రాజకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లు, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్, ప్రాసిక్యూషన్ డైరెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచంలో రోల్ మోడల్‌గా గ్లోబల్ సమ్మిట్

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల ఎనిమిది, తొమ్మిది తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్‌మోడల్‌గా నిలుస్తుందని రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సమ్మిట్‌కు దేశవిదేశాల నుంచి అనేక రంగాల్లో విశేష గుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించామని చెప్పారు. గడిచిన రెండేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు 2037 విజన్, 2047 విజన్ ఈ రెండు విభాగాలకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను ప్రకటిస్తామని వివరించారు. గడువులోగా పూర్తిస్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. తెలంగాణను దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ప్రజాప్రభుత్వం పనిచేస్తున్నదని వివరించారు. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.

మీనాక్షి నటరాజన్ కార్యక్రమాల సమన్వయ కర్తగా వేణుగోపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కార్యక్రమాల సమన్వయకర్తలుగా టిపిసిసి ఎన్‌ఆర్ఐ సెల్ కన్వీనర్ గంప వేణుగోపాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్‌కుమార్‌ను పార్టీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ నియమించారు. ఈమేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు.